పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా..



అమరేందర్‌రెడ్డి తల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

● మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 18 : జిల్లా కేంద్రంలోని సద్దలగుండులోని అమర్ నివాసంలో బుధవారం డాక్టర్ అమరేందర్‌రెడ్డి తల్లి గోవిందమ్మ ఏకాదశ దినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కొరమోని నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, ఆంజనేయులు, గణేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

క్రీడాకారులను పరిచడం చేసుకుంటున్న ఎమ్మెల్యే

దేవరకద్ర, సెప్టెంబర్ 18 : గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వెంకటసాయి పాఠశాలలో మండలస్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణప్రాంత యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతివిద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు ప్రతిక్రీడాకారుడు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు, కార్య కర్తలు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), సెప్టెంబర్ 18 : చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామానికి చెందిన వినోద్ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందాడు. దీంతో విషయం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి తెలుపగా, సీఎం సహాయ నిధి ద్వారా బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చెక్కు అందజేశారు.

చౌడూర్‌లో గ్రామకంఠం భూమి కబ్జా

● కలెక్టర్‌ను కలిసిన బాధితులు

నవాబ్‌పేట, సెప్టెంబర్18 : మండలంలోని చౌడూర్ గ్రామంలో ఉన్న గ్రామకంఠం భూమిని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసి కాంపౌండ్ గోడకట్టి తమకు బాట లేకుండా చేసి ముప్పుతిప్పలు పెడుతున్నారని అదే గ్రామానికి చెందిన బాధిత మహిళలు సువర్ణ, సుజాత, మాధవి బుధవారం కలెక్టర్ విజయేందిర బోయిని కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. కలెక్టర్‌ను కలిసిన అనంతరం బాధిత మహిళలు కబ్జా విషయాలను విలేకరులకు వివరించారు. గ్రామంలోని గౌడ కాలనీలోని 400 గజాల గ్రామ కంఠం భూమిని భీమయ్యగౌడ్, వీరేశ్‌గౌడ్ కబ్జా చేసినట్లు తెలిపారు. కబ్జా చేసిన జాగాలో చుట్టూ ప్రహరీ నిర్మించడంతో తమ ఇండ్లల్లో నుంచి బయటకు వెళ్లేందుకు దారి లేకుండా ఇబ్బందికర పరిస్థితులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గతంలో గ్రామ కార్యదర్శి, మండల అధికారులకు, పోలీసులకు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, కొంతమంది అధికారులు సైతం వారికే మద్దతు పలుకుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమ ఇండ్లలోకి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయించాలని వారు కోరుతున్నారు.

ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మాధవీలతను వివరణ కోరగా చౌడూర్‌లో గ్రామకంఠం భూమి వివాదం విషయమై గతంలోనే డీఎల్‌పీవో వచ్చి విచారణ చేపట్టారని, త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని వివరించారు.

48 గంటలు తాగునీటి సరఫరా బంద్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 18 : మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలకు 48 గంటల పాటు తాగునీటి సరఫరా నిలిచిపోనుందని మిషన్ భగీరథ కార్యనిర్వాహక అభియంత పుట్ట వెంకట్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న గురువారం ఉదయం 8గంటల నుంచి 21వ తేదీ శనివారం ఉదయం 8గంటల వరకు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి కెనాల్‌కు తిమ్మాజిపేట మండలం గుమ్మకొండ వద్ద నాగసాల నీటి శుద్ధి కేంద్రానికి వచ్చే పైపులైన్ అడ్డంగా ఉన్నందున ఆ పైపులైన్ బ్రిడ్జి మీదికి మార్చేందుకు గానూ సుమారు 48 గంటలు పడుతుందన్నారు. పనులు పూర్తయ్యే వరకు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. జడ్చర్ల, దేవరకద్ర, మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మొత్తం 458 గ్రామాలతోపాటు భూత్పూర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీల్లోనూ పాక్షికంగా నీటి సరఫరా ఉండదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.



దీక్షకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నేతలు

ఫార్మాను తరలించాలి

మద్దూర్, సెప్టెంబర్ 17 : ఫార్మా వల్ల కోస్గి మండలం తోగాపూర్ గ్రామానికి ప్రమాదం ఉందని ఫార్మాను ఇక్కడి నుంచి తరలించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. హకీంపేటలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరానికి బుధవారం చేరుకొని మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోయిని శ్రీనివాస్ ముదిరాజ్, రమేశ్‌యాదవ్, సురేశ్‌ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, పాండు పాల్గొన్నారు.

ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దు

నారాయణపేట, సెప్టెంబర్ 18 : భవన నిర్మాణ సంక్షేమ బోర్డు సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించరాదని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంతన్‌గారి బాల్‌రాం, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి నర్సింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొండన్న, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ పార్కు వద్ద సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లేబర్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ తిలక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

● కలెక్టర్ విజయేందిర బోయి

బాలానగర్, సెప్టెంబరు 18 : గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం బాలానగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆమె తనిఖీ చేశారు. దవాఖానలోని వివిధ వార్డులు, రోగుల ఓపీని, డాక్టర్లు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. దవాఖానలో ప్రసవాలు జరుగుతున్నాయా? ఈ నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయని డాక్టర్ సుస్మితను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జ్వరాల కేసులు నమోదు అవుతున్నాయా? మందులు చాలినంతగా ఉన్నాయా... అని ప్రశ్నించారు. సీజనల్ జ్వరాలు అధికంగా ఉంటున్నాయి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియం క్లాసుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే చదువుపైనే దృష్టిపెట్టాలని, ముఖ్యంగా ఉపాధ్యాయుల

బాలానగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

ద్వారా కెరీర్ గైడెన్స్ తీసుకోవాలని, పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని వారికి సూచించారు. తెలుగు మీడియం విద్యార్థులకు రామాయణం పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలు వేశారు. అనంతరం అక్షయపాత్ర ద్వారా సరఫరా అవుతున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం తాసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసి ధరణి, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ధరణి కేసులు పెడింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తాసీల్దారు శ్రీనివాసరెడిని ఆదేశించారు.

కల్యాణం.. కమనీయం

పాలమూరు,సెప్టెంబర్ 18 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండలో లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం బుధవారం పౌర్ణమి సందర్భంగా వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్,ఈవో శ్రీనివాసరాజు, పర్యవేక్షకులు నిత్యానందచారి, ఆలయ అర్చకులు, ఆలయ మాజీ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

నారాయణపేటరూరల్, సెప్టెంబర్ 18 : జాతీయ స్థాయిలో ఇన్‌స్పైర్ స్థాయిలో పేట జిల్లా విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారని డీఈవో అబ్దుల్‌గని తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ధన్వాడకు చెందిన స్వాతి గైడ్ టీచర్ శైలజ సహకారంతో రూపొందించిన ప్యాడి డ్రయింగ్ టూల్, దామరగిద్ద గురుకుల పాఠశాల విద్యార్థి శివారెడ్డి గైడ్ టీచర్ జరీనా సాయంతో కోకోనట్ ఫైబర్‌ప్లేట్స్ జాతీయ స్థాయిలో ఆకట్టుకుంటున్నాయన్నారు. ఈ నెల 19వ తేదీ గురువారం వరకు న్యూఢిల్లీలో ఈ ప్రదర్శనలు జరుగుతున్నాయన్నారు. వీరిని డీఈవో అబ్దుల్‌గని, సైన్స్ అధికారి భానుప్రకాశ్ తదితరులు అభినందించారు.

20న ఉచిత వైద్య శిబిరం

కరపత్రాలు విడుదల చేస్తున్న నిర్వాహకులు

నారాయణపేటరూరల్, సెప్టెంబర్ 18: లయన్స్‌క్లబ్ ఆఫ్ నారాయణపేట, పాతగంజ్‌లోని యశోదకేర్ దవాఖాన ఆధ్వర్యంలో 20న మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ హరినారాయణభట్టడ్, ప్రముఖ స్త్రీవైద్య నిపుణురాలు ప్రీతిరెడ్డి తెలిపారు. 20న ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటలకు మహిళలు, యువతులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని వారు సూచించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల దవాఖాన వద్ద హరినివాస్‌రాణి జ్ఞాపకార్థం అల్పాహారం పంపిణీ చేశారు.

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 18 : ఆత్మ రక్షణ కోసం ప్రతిఒక్కరూ కరాటే నేర్చుకోవాలని సన్‌షైన్ స్కూల్ కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం 19వ జాతీయ స్థాయి వీఐపీ చాలెంజర్ చాంపియన్‌షిప్ (కరాటే) పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో సన్‌షైన్ స్కూల్ పాఠశాల విద్యార్థి రాజేశ్వరి పాల్గొని ప్రథమ బహుమతిని సాధించింది. బుధవారం పాఠశాలలో విద్యార్థిని రాజేశ్వరిని అభినందించి సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాధన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన

మిడ్జిల్, సెప్టెంబర్ 18 : విత్తనశుద్ధితో రైతులకు అధిక దిగుబడులు వస్తాయని జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు అన్నారు. బుధవారం మండలంలోని కొత్తూర్ గ్రామంలో వేరుశనగ పంట సాగులో విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రసన్న, వైష్ణవి, సౌమ్య, గ్రామ రైతులు గణపతిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మల్లేష్ ఉన్నారు.

బంగారు షాపులో చోరీ

హన్వాడ సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలో ఓ బంగారం షాపులో మంగళవారం రాత్రి రెండు తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.10వేలు ఎత్తికెళ్లిన ఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం టంకర గ్రామానికి చెందిన కృష్ణయ్య మండలకేంద్రంలో బంగారు షాపు నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షాపు తాళాలు పగులగొట్టి రెండు తులాల బంగారం, 30 తులాల వెండి, రూ. 10వేలు ఎత్తికెళ్లినట్లు తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు బుధవారం షాపుతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు.

శాంతియుతంగా ర్యాలీ జరుపుకోవాలి

నారాయణపేట, సెప్టెంబర్ 18 : పట్టణంలో గురువారం నిర్వహించే మిలాద్ ఉన్ నబీ ర్యాలీని శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌతం బుధవారం ప్రకటనలో తెలిపారు. ర్యాలీ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని, పోలీస్ పికెట్స్, ప్రధాన చౌరస్తాలలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాపై మానిటరింగ్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేశామని వెల్లడించారు.

ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలి

పార్టీల నేతలో మాట్లాడుతున్న పేట కలెక్టర్

● పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 18 : ఓటరు జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా తయారు చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈనెల 13న గ్రామ పంచాయతీలలో డ్రాఫ్ట్ ఫొటో ఎలక్టరల్ రోల్స్ నిర్వహించినట్లు తెలిపారు. 19న అన్ని రాజకీయ పార్టీలతో మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. 26న డిస్పోజబుల్ ఆఫ్ అబ్జెక్షన్స్, 28న ఫైనల్ పబ్లికేషన్ ఆఫ్ ఫొటో ఎలక్టరల్ రోల్స్ ఉంటుందన్నారు. ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీల ఎంపీడీవో, తాసీల్దార్ కార్యాలయాలలో ఓటరు జాబితాను అందజేశామని, వాటి పరిశీలించిన అనంతరం తుది జాబితా సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్డీవో మధుమోహన్, డీఆర్‌డీవో మొగులప్ప, డీపీవో కృష్ణ, పార్టీల ప్రతినిధులు అలీషేర్, సలీం, వెంకటయ్య, బాల్‌రాం, గోపాల్, రాఘవరావు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 18 : పాఠశాలల్లో తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మండల నోడల్ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు, మండల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాఠశాలల కాంప్లెక్స్ హెచ్ ఎంలతో మమేకమై ప్రతివారం మండలంలోని రెండు పాఠశాలలను సందర్శించి తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, రాజేంద్రకుమార్, ఇన్‌చార్జి ఏఎంవో రామచంద్రచారి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 18 : తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ మల్లికార్జున్‌కు ఒకరోజు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దవాఖానలో పనిచేస్తున్న కార్మికులకు నెలనెలా కాకుండా ఐదు, ఆరు నెలలకు ఒక సారి వేతనాలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలకాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు మహేశ్వరి, కవిత, అనిత, లక్ష్మి, వెంకటయ్య, ప్రకాశ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నారాయణపేటలో నిరసన తెలుపుతున్న కార్మికులు



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవీందర్

లక్ష్యాలు సాధించాలి : డీఈవో

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), సెప్టెంబర్18 : పాఠశాలల్లో విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని తమ లక్ష్యాలను సాధించాలని జిల్లా విద్యాధికారి రవీందర్ సూచించారు. బుధవారం ఆయన చిన్నచింతకుంట మండలం లాల్‌కోట జెడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం తరగతి గదిలో అభ్యసన సామర్థ్యాలపై విద్యార్థులను ప్రశ్నించారు. కాగా పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన

నవాబ్‌పేట, సెప్టెంబర్ 18 : మండలంలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం స్వచ్ఛత, సంపూర్ణ పారిశుధ్యంపై పాఠశాలల్లో విద్యార్థులకు అధికారులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. మానవహారం నిర్వహించి ర్యాలీలు చేపట్టారు. అలాగే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాంనాయక్, ఎంపీవో భద్రునాయక్, ఏపీవో జ్యోతి, ఏపీఎం జీవరత్నం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీసేవా కార్యక్రమం

మరికల్, సెప్టెంబర్ 18 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని చిత్తనూర్, ఎక్లాస్‌పూర్ గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కొండన్న హాజరై ప్రజలతో కలిసి ఆయా గ్రామాల్లో రోడ్లను శుభ్రం చేయడంతోపాటు మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఏపీవో, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఓటరు జాబితా ముసాయిదాపై అభ్యంతరాలు

ఊట్కూర్ : ఓటరు జాబితాను పరిశీలిస్తున్న ఓటర్లు

ఊట్కూర్, సెప్టెంబర్ 18 : జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇటీవల విడుదలైన గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాపై పెద్దఎత్తున అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వార్డుల వారీగా రూపొందించిన ఫొటోతో కూడిన ఓటరు జాబితాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రదర్శనకు ఉంచడంతో మండలంలోని అన్నిగ్రామాల్లో ఓటర్లు తమకు సంబంధం లేని వార్డుల్లో తమపేర్లు నమోదు కావడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో వార్డుకు సంబంధించి 50 నుంచి 100మంది ఓటర్ల పేర్లు ఇతర వార్డుల్లోకి మారడంతో ఓటరు జాబితాలో కుటుంబ సభ్యుల పేర్లను సైతం గుర్తించేందుకు కష్టంగా ఉందని చాలా మంది ఓటర్లు బుధవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎంపీడీవో ధనుంజయగౌడ్ స్పందిస్తూ 21వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, గురువారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి జాబితాను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు అఖిలపక్ష సమావేశం

మరికల్/ధన్వాడ, సెప్టెంబర్ 18 : గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామాల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాలను రూపొందించడం జరిగింది. ఓటరు జాబితాపై సందేహాలు, అభ్యంతరాలు నివృత్తి చేసేందుకు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో కొండన్న బుధవారం ప్రకటనలో తెలిపారు. సమావేశాన్ని అన్ని పార్టీల నాయకులు హాజరుకావాలని కోరారు. అదేవిధంగా గురువారం ఉదయం ధన్వాడ మండల పరిషత్ కార్యాలయంలోనూ అఖిలపక్ష సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో సాయి ప్రకాశ్ తెలిపారు.

వార్డులలో పర్యటించిన కమిషనర్

జడ్చర్ల, సెప్టెంబర్ 18 : జడ్చర్ల మున్సిపాలిటీలోని వార్డులలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రాజయ్య పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు పారిశుధ్య పనులను చేపట్టి ఎక్కడకూడా చెత్తలేకుండా చూడాలని కార్మికులకు సూచించారు. పట్టణ ప్రజలు చెత్తను ఆరుబయట పారవేయకుండ చెత్తబుట్టల్లో చెత్తను వేయాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

మక్తల్, సెప్టెంబర్ 18 : మక్తల్ పట్టణంలో 11రోజులు భక్తులచేత విశేష పూజలందుకున్న గణపయ్యలను బుధవారం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఉత్సవాల్లో భాగంగా యువతీ, యువకులు డీజే పాటలకు నృత్యం చేస్తూ ఆకట్టుకున్నారు. పురవీధుల్లో అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోనూ వినాయక నిమజ్జనాలు చేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

అండగా ఉంటాను.. అధైర్యపడొద్దు

మూసాపేట, సెప్టెంబర్ 18 : అండగా ఉంటాను అధైర్యపడొద్దని కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ధైర్యం చెప్పారు. మండలంలోని జానంపేటకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రామకృష్ణ ఇటీవల రోడ్డుప్రమాదంలో తీవ్రగాయాలయ్యాయి. మెరుగైన వైద్యం అందించేందుకు మాజీఎమ్మెలే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చొరవ తీసుకొని హైదరాబాద్‌లో చూయించారు. ఇటీవల శస్త్రచికిత్స కూడా చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రామకృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ యాదవ్, శివరాములు, ఎండీ సత్తార్, అనిల్‌కుమార్‌రెడ్డి, సత్య నారాయణరెడ్డి, కొండయ్య, రాజు, వెంకటేశ్, పులేందర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), సెప్టెంబర్ 18 : కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకొని మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలేపల్లిలో డీఎల్‌పీవో విచారణ

జడ్చర్ల, సెప్టెంబర్ 18 : జడ్చర్ల మండలంలోని పోలేపల్లి గ్రామ పంచాయతీలో రికార్డుల టాంపరింగ్‌పై బుధవారం డీఎల్‌పీవో పండరినాథ్ విచారణ చేపట్టారు. పంచాయతీలో రికార్డుల టాంపరింగ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు డీఎల్‌పీవో పండరీనాథ్ పోలేపల్లి గ్రామానికి వెళ్లి పంచాయతీ రికార్డులను రిశీలించారు. ఆయన వెంట ఎంపీవో సరోజ ఉన్నారు.

అందరూ స్వచ్ఛతవైపు అడుగులు వేయాలి

భూత్పూర్, సెప్టెంబర్ 18 : అందరూ స్వచ్ఛతవైపు అడుగులు వేయాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ కోరారు. బుధవారం ఆయన పట్టణంలో స్వచ్ఛతా హీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరువుకట్టపై